


ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
సూర్య
◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం జనవరి 18, 2024 8 పేజీలు

# జోగురామన్న అవినీతి చరిత్రను వివరిస్తా. అడ్డి భోజారెడ్డి



**ఆదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అవినీతి చరిత్రను ఎపిసోడ్ల కొద్దీ వివరిస్తామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. తాను డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన నిన్న చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా కంది శ్రీనివాస రెడ్డి ప్రజా సేవాభవన్ లో బుధవారం భోజారెడ్డి పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి,అధికారం కోల్పోవటంతో రామన్న మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయాల్లోకొచ్చేముందు జోగు రామన్న ఆస్తులెన్ని, తన ఆస్తులెన్నో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అసలు జోగు రామన్న రాజకీయాల్లోకొచ్చిందే డబ్బు సంపాదనకోసమని విమర్శించారు. రిమ్స్ లో అడ్డగోలుగా ఉద్యోగాలమ్ముకున్నది నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. రామన్న అవినీఆతి చరిత్రను ఎపిసోడ్ల కొద్దీ వివరించినా సరిపోదని అన్నారు. ఆయన అవినీతి రాస్తే రామాయణం చెబితే మహాభారతం అన్నారు. ఆయన సొంత ఊరు దీపాయి గూడ, లో హన్మాన్ విగ్రహం ముందు తాను కంది శ్రీనివాస రెడ్డి,నుండి డబ్బులు తీసుకోలేదని ప్రమాణం చేస్తానని ఆయనకు దమ్ముంటే తీసుకున్నట్టు ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. నీ చరిత్రేంటి, నా చరిత్రేంటో ప్రజలకు బాగా తెలసునన్నారు.కాంట్రాక్టు ఉద్యోగాలు, ప్రభుత్వోద్యోగుల ట్రాన్సఫర్ల లో లక్షలాది రూపాయలు తీసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పార్టీ మారేముందు పదవులు త్యజించాలని ప్రశ్నించే నైతిక అర్హత నీకుందా అని అన్నారు. సహకార సంఘాల పదవులు పార్టీ గుర్తుతో కాదు, రైతుల ఓట్లతో వచ్చినవని సమాధాన మిచ్చారు. మేం కేవలం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ లో చేరాము తప్ప డబ్బులకోసం కాదని తేల్చి చెప్పారు. డబ్బులకోసం రాజకీయాలు చేసే చరిత్ర నీదని దుయ్యబట్టారు.జోగు రామన్నకు దమ్ముంటే మాపై అవిశ్వాసం పెట్టాలని సవాల్ చేసారు. ఏమీ లేని తనకు ఇపుడు 5,6 వందల కోట్ల ఆస్తులెక్కడినుండొచ్చాయో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.అప్పట్లో రెండుకోట్లిస్తేనే టీఆరెస్ లో చేరుతానని కేసీఆర్ ను డిమాండ్ చేసింది నిజం కాదా రామన్న అని ఎద్దేవా చేసారు. అభివృద్ధికోసం పార్టీ మారిన తమను టచ్ చేసి చూస్తే కరెంట్ షాక్ లు తగుల్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ జడ్పిటిసి తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్లు జంగుపటేల్, భోజారెడ్డి(రాంపూర్), సీనియర్ నాయకులు మునిగెల విఠల్ ,సయ్యద్ సుజాత్ అలీ, శ్రీనివాస్,ఎండి రఫీఖ్, శంకరయ్య ,లింగన్న,ఎం ఏ .షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు రోడ్డు భద్రతానిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

వాహనదారులు, పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 బ్యానర్లు, గోడప్రతులు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపే వారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు. వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి , 17 జనవరి సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీలలో పన్నుల వసూలు నిర్దేశి త లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీఓ లతో లక్ష్యాల సాధన



ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉండి అర్హత గల ప్రతి కూలికి పని కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్ల నిర్మాణాలు, కమ్యూనిటీ ఆస్తుల ఏర్పాటు, నర్సరీల నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో మార్చి 31వ తేదీలోగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, గ్రామపంచాయతీల కార్యదర్శులు పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆ దిశగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కుమార్ హుస్సేన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం బిజీగా ఉండే పోలీసులకు క్రీడలతో ఆహ్లాదం

### -డీసీపీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

**మందమర్రి టౌన్,జనవరి17,సూర్యమేజర్ న్యూస్.**

నిత్యం బిజీగా ఉండే పోలీసులు ఈ క్రీడలతో ఆహ్లాదకరంగా గడిపారని, క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని డీసీపీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు.మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం పోలీస్ అధికారులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ పోటీలను డీసీపీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరానికి ఒకసారి ఇలాంటి విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించటం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ పోటీలలో బెల్లంపల్లి ఎసిపి, జైపూర్ ఏసీపీ మంచిర్యాల సబ్ డివిజన్ పోలీసులతో పాటు డిసిపి పాల్గొన్నారు. ఉత్కంఠగా జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో డీసీపీ జట్టు అనూహ్యంగా విజయం సాధించింది. అనంతరం డిసిపి గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి ఎసిపి సదయ్య, మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్ర కుమార్‌లతో పాటు రామగుండం కమిషనరేట్ పరిధిలోని సీఐలు,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పోటీలలో పాల్గొన్నారు.



# విద్యార్థి నాయకుడిని ఎమ్మెల్సీ పదవి కేటాయించడం హర్షణీయం

**-ఎన్ఎస్‌యుఐ నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ అంజద్**

**నిర్మల్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి సభ్యులుగా డాక్టర్ బల్మూరు వెంకట్‌ను నియమించడం పట్ల ఎన్ఎస్‌యుఐ నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజద్ షేక్ అభినందనలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా వివిధ ఉద్యమాలలో పాల్గొన్న డాక్టర్ వెంకట్ నేపథ్యం చాలా గొప్పదని,విద్యార్థి హక్కుల కోసం పాటుపడటంలో అతని నిబద్ధతను నొక్కిచెప్పారు. విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ గుర్తించిందనడానికి ఈ నియామకం నిదర్శనం అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల పక్షాన చురుగ్గా పోరాడిన నాయకులకు తగిన గౌరవం ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ నాయకత్వంతో వెంకట్‌కి మంచి సత్సంబంధాలు ఉన్నాయని,జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు ప్రకటనలో తెలియజేశారు. రానున్న రోజుల్లో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఒక బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు.



# క్రీడలతోపాటు చదువులపై దృష్టి సారించాలి

**ఉట్నూర్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్ :**



క్రీడలతో పాటు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ నిర్వహించిన 7వ ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రీడలతో పాటు ఉన్నత చదువులను చదువుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. కొన్ని రోజుల క్రితం ఉట్నూర్ ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గెలుపొందడం హర్షణీయమన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు అధికారులతో కలసి క్రీడ పోటీలను ప్రారంభించారు.





# జిల్లా విద్యాధికారిణి కి విశ్వ కళ్యాణం పుస్తక బహుకరణ

**ఆదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సిద్దేశ్వర సంస్థాన్ పాట్నాపూర్ సంస్థాన అధిపతి సద్గురు పూలాజి బాబా బోధనలను వివరిస్తూ బి. ఉషారాణి సంపాదకీయంలో ముద్రించబడిన "విశ్వ కళ్యాణం" అనే ఆధ్యాత్మిక గ్రంథాన్ని ఆదిలాబాద్ జిల్లా విద్యాధికారిణి టామ్నే ప్రణీతకు, ఆదిలాబాద్ ధ్యాన సత్సంగ సభ్యులు సుకుమార్ పేట్కులే, ఆర్. ప్రతాప్ సింగ్ లు బహుకరించారు. బుధవారం డీ.ఈ.ఓ కార్యాలయంలో ఆమెను కలిసి పుస్తకాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ పేట్కులే మాట్లాడుతూ పూలాజి బాబా గారి ధ్యాన, జ్ఞాన బోధనల వల్లే తాము ఒక దిక్కు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ మరో దిక్కు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకోగలుగుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం ద్వారా జ్ఞానంతో పాటు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# అర్లీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గజానంద్



**తలమడుగు,జనవరి17,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని అర్లి(కే) గ్రామంలోని మాల సంక్షేమ సంఘం గ్రామ కమిటీని మండల అడా కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా నిమ్మల గజానంద్, ప్రధాన కార్యదర్శిగా నక్క సాయి, ట్రెజరీ వెంకటేష్, ఉపాధ్యక్షులు అభిలాషలను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘాన్ని అన్ని విధాల బలోపేతం చేసి సంఘాన్ని అభివృద్ధి పరుస్తామని నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల టౌన్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో పలు చోట్ల అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ తన హయాంలో మంచిర్యాల అభివృద్ధికి చాలా కృషి చేశానని, అందులో భాగంగానే కేసీఆర్ నాయకత్వంలో మంచిర్యాల్‌కి సుమారు136.6 కోట్లు మంజూరయ్యాయని, ఆ మంజూరైన నిధులతోనే ఇప్పుడు మంచిర్యాల పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆ పనులను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఇట్టి అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి అవుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణంకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

**-ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

**భైంసా,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఆయనను విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా సాయశక్తుల కృషి చేస్తానని హామీఇచ్చారు.




సూర్య

గురువారం, 18 జనవరి 2024

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డింపి ఐటిఐ పై చర్యలకై వినతి పత్రం

**మంచిర్యాల టౌన్, జనవరి 17,సూర్యా మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్ సబ్వేషన్ వెనకాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న డింపి ఐటిఐ పై చర్యలు తీసుకోవాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీరాల వంశీ ఉపాధి కార్మిక, శిక్షణ కర్మాగారాల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాణి కుముదిని (ఐఏఎస్) కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల వంశీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో రాంనగర్ సబ్వేషన్ వెనకాల రేకుల షెడ్డులో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న డింపి ఐటిఐ పై ప్రభుత్వం వెంటనే స్పందించి ఐటిఐ మూసివేయాలని, ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు అందించకపోవడం చాలా శోచనీయమని అన్నారు.

## పట్నాపూర్ గ్రామానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న .ఎంపిపీ శ్రీనివాస్

**బోథ్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పట్నాపూర్ గ్రామంలో పరమ పూజ శ్రీ శ్రీ



పులాజి బాబా వారి భక్తుల సౌకర్యం కొరకు గతంలో పట్నాపూర్ గ్రామ ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయలను బుధవారం అందించి ఎంపిపి శినివాస్,మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్నాపూర్ గ్రామం అంటేనే ఆధ్యాత్మిక చింతనకు మారుపేరని అన్నారు భక్తుల కొరకు షెడ్డు నిర్మాణ పనులు చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నాను.అలాగే మండల పరిషత్ నిధులతో నాలుగు లక్షలతో డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. కోటాకే గ్రామంలో పాఠశాల మరమ్మత్తుల పనులను ప్రారంభించారు.అనంతరం శ్రీధర్ రెడ్డి,పుట్టినరోజు ను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ శంకర్, శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ యు పి పి టీయస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**




జిల్లా కేంద్రంలోని విద్యా శాఖ కార్యాలయంలో, బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి టామ్నే ప్రణీత, చేతుల మీద రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షులు చౌహాన్ దేవిదాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక పొచ్చన్న, రాష్ట్ర నాయకులు సోమ శ్యాంసుందర్ రెడ్డి,జావిద్ అలి,రాష్ట్ర మాలి సంఘ అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే,జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అశోక్, ఎస్ ఓ శ్రీకాంత్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నాగోబా జాతరలో గట్టి బందోబస్తు ఏర్పాటు

## అదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం





**ఇంద్రవెల్లి జనవరి 17 సూర్య మేజర్ న్యూస్ :**



నాగోబా జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గౌస్ అలం సూచించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఉన్న మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబాను బుదవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.నాగోబా ఆలయ చరిత్ర గురించి మెస్రం వంశీయుల పెద్దలను అడిగి తెలుసుకున్నారు.నాగోబా జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఏవో రాజమౌళి ,మెస్రం వంశీయులు జిల్లాఎస్పీకు నాగోబా చిత్రపటం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ , సిఐ రామకృష్ణ ఎస్సై డీ సునీల్ ఆలయ కమిటి పీఠధిపతి మెస్రం వెంకట్ రావు మాజీ సర్పంచ్ మెస్రం నాగ్ నాథ్ ,ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమాదేవి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 జనవరి సూర్య మేజర్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్ లోని బాబాపూర్ (బాలికలు), కాగజ్ నగర్(బాలురు 1, 2) లలో 5వ తరగతిలో నూతన అడ్మిషన్లు, 6, 7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న మైనారిటీ సీట్ల భర్తీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశం కొరకు అర్హులైన మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్సీలు) అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 18వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ లోగా ఆన్ లైన్ లో http:/tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అడ్మిషన్లకు సంబంధించిన వివరాల కొరకు మైనారిటీ గురుకుల పాఠశాలలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళా అభ్యర్థులకు కాంట్రాక్టు ఉద్యోగాలు

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లా భరోసా సెంటర్లో కాంట్రాక్టు ఉద్యోగ నియమకాలు చేపడుతున్నట్లు బుధవారం తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ వీరన్న ఆధ్వర్యంలో రిసెప్షనిస్ట్ 1, సపోర్టు పర్సన్ 2, లీగల్ సపోర్ట్ పర్సన్ 1, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం 1 పోస్టులకు దరఖాస్తు కోరుతున్నారు. మహిళా అభ్యర్థులు బయోడేటాతో ఈనెల 25వ తేదీన జిల్లా ఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో రాణించాలి








**ఆదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో రాణించాలని స్థానిక శాసన సభ్యులు వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం ఉట్నూర్ లోని కేబి కాంప్లెక్స్ క్రీడా మైదానంలో ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాదు పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వెంకట్ నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి నవీన్ నికోలస్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలమ్, పిఓ చాహత్ బాజ్ పాయ్, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా క్రీడా జ్యోతి తో కార్యక్రమాన్ని ప్రారంభించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అతిథులు విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్బంగా ఖానాపూర్ శాసన సభ్యులు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు క్రీడా రంగాలలో రాణిస్తూ, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా రంగాలలో రాణించి పథకాలు సాధించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆటలతో పాటు చదువులోను రాణించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించడంతో క్రీడాకారులు ఒలంపిక్స్, ఆసియన్ వంటి గేమ్ లలో 200 పైగా పథకాలు సాధించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్రాలలో ఖేలో ఇండియా వంటి పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రీడలలో రాణించేందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.



గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ, 7వ ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ లో పాల్గొంటున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1022 గురుకుల విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తూ 5 వేల మంది వివిధ క్రీడా పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వికాసం, ఆరోగ్యం కోసం ఇలాంటి స్పోర్ట్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు భోజన వస్తతులు కలిపిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి, నీట్ లలో ర్యాంక్ లు సాధిస్తున్నారని, అలాగే క్రీడలలో జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు తీసుకువస్తున్నారని అన్నారు. విద్యార్థులు క్రీడలలో రాణించేందుకు మెనూ ప్రకారం భోజనం అందిస్తూ, ప్రత్యేక కోచ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, స్పోర్ట్స్ లీగ్ కార్యక్రమంలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ గేమ్స్ తన చిన్ననాటి రోజులను గుర్తు చేస్తుందని, కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు.

ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, 7వ ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ లో కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, రన్, ఆర్చరీ వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 4 రోజులపాటు నిర్వహించే క్రీడాపోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు, కోచ్, సిబ్బందికి అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల వికాసం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యాజిక్ షో వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడాపోటీలు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, దేనినైనా సమానంగా తీసుకొని జీవితంలో విజయాలు సాధించాలని కోరారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరూ విజేతలేనని పిఓ పేర్కొన్నారు.

బోథ్ శాసన సభ్యులు మాట్లాడుతూ, క్రీడా రంగాలలో రాణించే విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొవాలని సూచించారు.అనంతరం క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించి, 800 మీటర్ల రన్ లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, మెడల్ లను అందజేశారు. ఈ సందర్బంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేరడిగొండ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లఖంపూర్ గ్రామ సర్పంచ్ కొమరం జంగు కోరారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో భాగంగా,బుధవారం మండలంలోని లఖంపూర్, గ్రామపంచాయతి కార్యాలయంలో గ్రామీణ ప్రాంత ప్రజలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు,ఆయుష్మాన్ భారత్ ,జన ఆరోగ్య యోజన ,జన్ దన్ యోజన, పిఎం సురక్ష భీమ జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ స్వానిది యోజన,హెల్త్ కార్డులు అర్హులైన లబ్ధిదారుల ఉజ్వల పథకం, మహిళా సంక్షేమ పథకాలు వినియోగం ఆపత్కాలంలో ఆదుకునే బ్యాంకు ఇన్సూరెన్స్ నూతన పథకలైన విశ్వకర్మ యోజన,తదితర పథకాల గురించి గ్రామస్తులకు ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు శాఖ మేనేజర్,టిజిబి శాఖ మేనేజర్ పంచాయతీ కార్యదర్శి , ఏఎన్ఎంలు అంగన్వాడీ ,ఐకేపి, బిపిఎం,ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ

**బోథ్ జనవరి 17 సూర్య న్యూస్,**

బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో బుధవారం అభివృద్ధి పనులకు బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ భూమి పూజ చేసారు.మండల ప్రజా పరిషత్ ఎంపిపి బోథ్ నిధుల నుండి 4.28 నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలతో సైడ్ డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మరుమూల గ్రామాల అభివృద్ధికి తన వంతుగా నిధులు కేటాయిస్తూ సమస్యల పరిష్కారనికి కృషి చేయడం జరుగుతుందని.గ్రామంలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులు చేపట్టి మిగితా గ్రామాలకి అభివృద్ధిలో ఆదర్శంగా పట్నాపూర్ గ్రామం నిలువడం జరిగిందని తెలిపారు. మున్ముందు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం పూలజీ బాబా మందిర్ నిర్మాణానికి లక్ష రూపాయలు భక్తులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా ఎంపిపి శ్రీనివాస్ ను సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ ,ఎంపిడిఓ సుశీల్ కూమార్ రెడ్డి,ఎంపిటిసి జూగాదిరావ్, పిఏసిసి చైర్మన్ ప్రశాంత్, ఆయా గ్రామల సర్పంచ్ ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం, 18 జనవరి 2024

# చట్టబద్ధతలేని లంబాడాలను,ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

## - ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ నాయకుల డిమాండ్

**ఆదిలాబాద్ జనవరి 17 మేజర్ న్యూస్**



చట్టబద్ధతలేని లంబాడాలను,ఎస్టీ జాబితా నుండి తొలగించాలని,ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలు గ్రామ పటేళ్లు దేవారి మహాజన్ ప్రజల సమక్షంలో( తంతోలి) ముత్యాలమ్మ గుడి దగ్గర ఆదిలాబాద్ రూరల్ మండల తుడుం దెబ్బ కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మెస్రం కేశవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సెడమకి గంగారం, ప్రధాన కార్యదర్శిగా మెస్రం రవి,ఉపాధ్యక్షులు సలాం దౌలత్ రావు,గేడం రాము,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొడం గణేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు.ఆదివాసి నిరుద్యోగ యువతకు స్పెషల్ డిఎస్సి వేసి వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల తక్షణ మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు హక్కులు జీవోలు అమలు చేయాలని సూచించారు. తమ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చాకుంటే,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల అశ్వత్వం కోసం ఆదివాసీల మనుగడ కోసం ఆదివాసీల చట్టాల అమలు కోసం రాజులేని పోరాటం కొమరం భీమ్ భిర్సా ముండా రాంజీవన్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని పాలకులకు ప్రభుత్వాలను హెచ్చరించారు. 10 పేసా చట్టాలు అక్కడ బంధిగా అమలు చేయాలని జీవో నెంబర్ 3 8 గా అమలు చేసి 29 ప్రభుత్వ శాఖల జీవోలను చట్టం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొడం గణేష్,కుమ్మర శ్యామ్ రావు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోడప నగేష్ జిల్లా అధ్యక్షులు పుర్కా భపురావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ ,ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక జిల్లా ఉపాధ్యక్షురాలు సోయం లలిత సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మర అశోక్ మెస్రం భాస్కర్ మడవి గణేష్,అదిలాబాద్ డివిజన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేందూర్ మనోహర్, డివిజన్ కమిటీ మహిళా సంఘం అధ్యక్షురాలు గంగదేవి ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు హెర కుమ్మర దీపక్,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

**ఇంద్రవెల్లి జనవరి 17 సూర్య మేజర్ న్యూస్:**

ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక ఆధార్ అప్డేట్ కోసం ప్రజలు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని. వెంటనే ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకాడే ఉత్తం. జిల్లా నాయకులు సోమోరే నగో రావు బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సందర్శించి కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# లబ్ధిదారులకు,ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**అదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద దహెగూడ గ్రామములో ( పివిటిజి) రిషి శంకేర్



ఇండెన్ గ్యాస్ ఏజెన్సీకి సంభందించిన అర్హులైన లబ్దిదారులకు బుధవారం గ్యాస్ కనెక్షన్లు ఉచితముగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సమక్షములో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తదుపరి అర్హులైన వారిని గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రేషన్ కార్డు కలిగి ఉండి ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేని వారు ఈ పథకము సద్వినియోగం చేసుకొని ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. అర్హులైన తెల్ల రేషన్ కార్డు కుటుంబాలు,తమ దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకమ,క్రింద దరఖాస్తులు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జనవరి17,సూర్య మేజర్ న్యూస్ :**



స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు,తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు,సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 8,2024 వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్ధవంతంగా నిర్వహించడంజరుగుతుందని, 18 సం॥లు వయస్సు నిండేందుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఫిబ్రవరి 2, 2024న అభ్యంతరాలను,ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 8వ తేదీన తుది జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు,జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల వివరాలు జాబితాలో ఉండే విధంగా నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు,తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్దఅందుబాటులో ఉంటాయని తెలిపారు.

# కుబీర్ లో జాగృతి ప్రత్యేక సంచికన ఆవిష్కరణ

**కుబీర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని చిన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రామ మందిరం ఉద్యమానికి



సంబంధించిన జాగృతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.అయోధ్య ఉద్యమ చరిత్ర దేశ ప్రజలకు తెలిపేందుకే జాగృతి ప్రత్యేక సంచిక రూపొందించిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్ అన్నారు.అంతేకాకుండా శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శమని,శ్రీరాముని గుణగణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుబీర్ సర్పంచ్ మీరా విజయ్ కుమార్,ప్యాట లక్ష్మణ్,పుప్పాల పీరాజి,ఈర్ల హన్మండ్లు,ఎన్నెల కంచరం,బంక బాబు,నార పరశురాం,బోయిడి అభిషేక్,లత,పద్మ,వాసు,ప్రభాకర్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కడెం,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. వారంతా చిన్ననాటి



స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్ లో కడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషకర విషయాలను గుర్తు చేసుకున్నారు. అప్పుడు కడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు ఉపాధ్యాయులను,స్నేహితులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో 2003-04 బ్యాచ్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పురస్కారాల కొరకు దరఖాస్తుల స్వీకరణ - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్ :**

పాలనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులు (సివిల్ సర్వెంట్స్) లకు అందించేందుకు ప్రధానమంత్రి పురస్కారాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.



బుధవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజాఫిర్యాదుల విభాగం సంయుక్త కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాటగిరీ-1లో 12 ప్రాధాన్యత రంగాల క్రింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 10 అవార్డులు, క్యాటగిరీ-2లో కేంద్ర, రాష్ట్ర, జిల్లాల వారిగా ఆవిష్కరణల విభాగంలో ఉత్తమ సేవలు అందించిన వారికి 6 అవార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి పురస్కారాలు-2023లో హర్ ఘర్ జల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ / పట్టణ), మిషన్ ఇంద్రధనస్సు, జన ఆరోగ్య యోజన, ఉజ్వల యోజన, స్వనిధి, మాతృవందన యోజన, విశ్వకర్మ యోజన, ముద్ర యోజన, పోషణ్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు పథకాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించిన సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 1, 2021 నుండి జనవరి 31, 2024 మధ్య కాలంలో చేసిన సేవలకు పురస్కారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు, సంస్థలు, రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు, జిల్లాల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, 5 దశలలో దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని, తుది దశలో పురస్కార గ్రహీతలను ప్రధానమంత్రి ఆమోదిస్తారని, ఈ నెల 31వ తేదీ లోగా అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సాహిత్య సామ్రాట్ అన్న భాహు సాటే విగ్రహా ప్రతిష్టాపనకు విరాళం

**తానూర్,జనవరి 17,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఉమ్రి(కె) గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్న భాహు సాటే విగ్రహ



ప్రతిష్టాపన జరుగుతుంది.ఈ సందర్భంగా బోసి గ్రామ మాదిగ కమిటీ సంఘం ఆధ్వర్యంలో 7500 రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోసి మాదిగ కమిటీ సభ్యులు బ లేరావు పండరి,గడేకర్ మనోహర్,బలేరావు నాగన్న, గడేకర్ బాబు,సాయినాథ్ బలేరావు,ఉమ్రి గ్రామ అధ్యక్షులు చీలింకర్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్ధులను మర్యాదపూర్వకంగా కలిసిన, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్ జనవరి 17 మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గౌష్ ఆలం,బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంఎలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి పి శివరాం ప్రసాద్లను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్క అందజేసారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లా న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసుల పట్ల, ఇతర అంశాలపై చర్చించారు.



# ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు ఘన సన్మానం

**ఆదిలాబాద్ ,జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**



అదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తన స్వగ్రామమైన ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల పరిధిలోని అడ కు ఎన్నికల్లో విజయం అంతరం మొదటి సారి వెళ్లారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున డప్పు బాజాలతో ఊరేగింపు నిర్వహించారు. అంతరం సన్మాన సభలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో అది మొదటి సారి కావచ్చు ఒక గ్రామంలో ఎన్నికల కోసం తమ ప్రియతమ నాయకుడు గెలవాలని మొహూర్తం చూసుకొని ఓటు వేసింది నా గ్రామమని ఆన్నారు. అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై 3 గంటలయ్యింది గ్రామంలో ఒక్క ఓటు పోల్ కాలేదు, విషయం అడిగిన అధికారులు నిజంగా ఆశర్యానికి లోనయ్యారన్నారు. 30 ఏళ్ళ నుండి నావెన్నంటి ఉంది నాకు ధైర్యాన్ని ఇచ్చి రాజకీయాల్లో నాకు విజయాలను అందించిన నా అడ గ్రామ ప్రజలకు నేను జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.నా విజయానికి కారణమైన నా బీజేపీ కుటుంబానికి నేను ఎంతో రునపడి ఉన్నాను వారికి ఎన్ని కష్టాలు వచ్చిన ఎన్ని వత్తిళ్ళు వచ్చిన తమ ఎక్కడ అధైర్య పడకుండా నాతో ఉన్నారు, ఒక్క ఓటమికే పార్టీలు మారే నాయకుల కార్యకర్తలు ఉన్న ఈ రోజుల్లో బీజేపీ కార్యకర్తలు నాయకులు నాకు తోడుగా ఉన్నారని ఒక తరుణంలో భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మండల నాయకులు, జిల్లా నాయకులు,.. రాందాస్, లోక ప్రవీణ్.విజయ్, అంకత్ రమేష్. అదినట్ .అడ గ్రామ సర్పంచ్ పాయల్ శరత్. చంద్రకాంత్ కర్ణాకర్ రెడ్డి రమేష్ వసంత్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాగోబా జాతర తైబజార్ వేలం పాట

**ఇంద్రవెల్లి, ,జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కెస్లాపూర్ గ్రామంలో మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబా జాతర కు సబందించిన తైబజార్ వేలంపాటను బుదవారం పూర్తి చేశారు.2023-2024 సంవత్సరానికి గాను తైబజార్, విద్యుత్ , పృలలు ,పుట్నాలు కొబ్బరి తదితర వేలంపాట కేస్లాపూర్ నాగోబా దర్బార్లో నిర్వహించారు.వేలం పాటలో అత్యధికంగా తైబజార్ కు 725000 లక్షల వేలం పాట పాడి గెడం



మనోహర్ దక్కించుకోగా,127000 లక్షలతో విద్యుత్ బాబా ఖాన్ , ప్యాలలు 40000 వేలకు నరేష్ ,12000 వేలకు కొబ్బరి దుకాణాలను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో రాజమౌళి ఆర్డీవో జివకర్ రెడ్డి ఎంఆర్ఓ ప్రవీణ్ ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్ రావు,మాజీ సర్పంచ్ మెస్రం నాగ్ నాథ్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్రామాయణంపై శ్రీ కృష్ణానంద ప్రవచనాలు

**ఆదిలాబాద్ జనవరి 17 మేజర్ న్యూస్**

అయోధ్య శ్రీ రామ జన్మభూమి మందిర ప్రతిష్టాపన సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో శ్రీమద్రామాయణంపై ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త శ్రీ కృష్ణానందచే ఈనెల 18వ తేదీ నుంచి 22వరకు ప్రవచనాలు కొనసాగుతాయని తద్వనం కార్యదర్శి ఎస్. గోవర్ధన్ అన్నారు. స్థానిక శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు ఈ ప్రవచనం కొనసాగుతుందని, 22వ తేదీన ఉదయం 11 గంటలకు సీతారాముల కళ్యాణ మహోత్సవంతో పాటు మధ్యాహ్నం 1 గంటలకు అన్నదానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తద్వనం కమిటీ సభ్యులు కుంట శ్రీనివాస్ రెడ్డి, కురుమెల్లి లింగన్న, తిప్పరెడ్డి లింగరెడ్డి, కోవ సీతారాం, ఉత్తర్ వార్ సుధాకర్, కళ్లెం కరుణాకర్ రెడ్డి, ఏనుగు శివ్వరెడ్డి, నానయ్య, భగవాండ్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం, 18 జనవరి 2024

# గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్లాన్ (జిపిడిపి) రూపొందించి ఈనెల 27వ లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలి

### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి,జనవరి17,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్లాన్ (జిపిడిపి) రూపొందించి ఈనెల 27వ లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి



నిర్దేశిత 2ను సాధించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ మండల అభివృద్ధి అధికారులను



ఆదేశించారు.ప్రతీ మండల్లో మోడల్ అంగన్వాడి ఏర్పాటు చేసే అందులో అన్ని సదుపాయాలు కల్పించాలి.బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఓరియంటెషన్ నిర్వచించారు. అదనపు కలెక్టర్, సిఈఓ., డిఆర్డిఓ. మండల అభివృద్ధి అధికారులు,ఎ.పి.ఓ..లతో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్లాన్ (జిపిడిపి) తీర్మాణాలు, ఉపాధి హామీ పనులను మండలాల వారిగా సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో 2024-25 సంవత్సరానికి గాను గ్రామ పంచాయితీ సెక్రటరీ నోడల్ అధికారిగా గ్రామ అభివృద్ధి ప్లాన్ రూపొందించుకొని ఈనెల 27 న గ్రామ సభల ద్వారా తీర్మాణాలు రూపొందించాలని, జనవరి 31 లోగా సంబధిత ఆన్లైన్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీలలో చేపట్టిన పనుల తీర్మాణాలను పరిశీలించి గ్రామ పంచాయితీలలో కవర్ కాని పనులను మండల స్థాయి అభివృద్ధి ప్లాన్ ద్వారా (ఎంపిడిపి) వచ్చే ఫిబ్రవరి 7 వ తేదీలోగా తీర్మాణం చేపట్టి 10 వ తేదీ లోగా అప్లోడ్ చేయాలని, అలాగే జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 16 లోపు తీర్మాణం పూర్తి చేసి 20వ తేది లోగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పారిశుద్యం, త్రాగునీరు, తదితర గ్రామ పంచాయితీల అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని తీర్మాణాలు చేపట్టాలని సూచించారు.ఉపాధి హామీ పనులలోలి ఎలాంటి అలసత్వం ఉండవద్దని, గ్రామాల అభివృద్ధికి ఏ పనులు చేపడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలని, పనులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ అవసరాలను బట్టి తీర్మాణించిన పనులను త్వరితగతిన ఆమోదం పొంది పనులను ప్రారంభించాలని, ప్రధానమైన పనులు ఫామ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ అనుబంధ పనులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతనిచ్చేలా పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పనులకు హాజరు అయ్యే కూలీలకు వంద శాతం మొబైల్ యాప్ ద్వారా హాజరు చేపట్టాలని, చేసిన పనులకు భువన సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేయాలని,పనులలో నాణ్యత పాటించాలని, ఎం.బి. రికార్డులు చేపట్టి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛభారత్ సంబంధించి అన్ని కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని,స్వచ్ఛ భారత్ పారిశుద్యం పనులపై ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని, మురికి కాలువల చివరి భాగంలో ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పారిశుద్యం మెరుగుపరచాలని తెలిపారు. నర్సరీలలో అన్ని మొక్కలు వంద శాతం బ్రతికేలా, పెరిగేలా సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, నర్సరీలలో ప్రజలకు అవసరమైన కరివేపాకు, కుంకుడు, గంగరేగి, సీతాఫలం,ఈత, బొడ్డుమల్లె, సీతమ్మ జెడ, కాగితం పూల చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి శుక్రవారం వాటరింగ్ డే చేపట్టి ప్లాంటేషన్ మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలిపారు. మండల కార్యాలయాలు, పరిసరాలు ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని,ఉపాధి హామీ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ శుభ్రంగా, క్రమపద్ధతిగా ఉండాలని, సరైన చోట వాటిని భద్రపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా పరిషత్ ముఖ కార్యనిర్వహణ అధికారి సుధీర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఎంపిడిఒ లు, ఎంపీ ఓ లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్థులను స్వీకరించాలి

**పెంబి, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులను తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలలో స్వీకరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు.బుధవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలువురు అర్హులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంబి మండలంలోని గ్రామాలలో కేవలం ఒక్కోరోజు మాత్రమే కార్యక్రమంను నిర్వహించడం ద్వారా అనేక మంది పేద ప్రజలు దరఖాస్తు చేసుకోలేక పోయారని, దూర ప్రాంతాలలో ఉన్న అర్హులు కూడా దరఖాస్తు చేయలేక పోయారని తెలిపారు. వెంటనే మండల ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేసారు.

## జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు

**పెంబి,జనవరి 17, సూర్య మేజర్ న్యూస్:**



జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని పెంబి (రేంజ్) డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రతాప్ నాయక్ అన్నారు. బుధవారంపెంబి మండలంలోని తాటిగూడ, పుల్గపండ్రి, రాగిదుబ్బ,కొసగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని రాయి గూడెం లో అడవి, సంపాదన, వన్య ప్రాణుల సంరక్షణ మరియు అడవిలో అగ్ని ప్రమాదల నివారణ పై అవగాహనా సదస్సును నిర్వహించారు. వన్య ప్రాణులను వేటడటం, అడవిలో నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమణి అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సీబీసిఈ సంపదను కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రాజు,ఆఫ్ ఎస్ ఓ రవీందర్, లచ్చన్న, రాజు, మనోహర్, శ్రీనివాస్, రాంచందర్, శ్రీనివాస్, మహేందర్, సంతోష్, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యర్థులకు కాంట్రాక్టు ఉద్యోగాలు

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లా భరోసా సెంటర్లో కాంట్రాక్టు ఉద్యోగ నియమకాలు చేపడుతున్నట్లు బుధవారం తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ వీరన్న ఆధ్వర్యంలో రిసెప్షనిస్ట్ 1, సపోర్టు పర్సన్ 2, లీగల్ సపోర్ట్ పర్సన్ 1, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం 1 పోస్టులకు దరఖాస్తు కోరుతున్నారు. మహిళా అభ్యర్థులు బయోడేటాతో ఈనెల 25వ తేదీన జిల్లా ఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## దేవరకోట ఆలయ హుండీ లెక్కింపు

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. అన్ని హుండీలు కలుపుకొని రూ. 3, 18, 053 లక్షల ఆదాయం సమకూరిందని ఇన్ చార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి రంగు రవి కిషన్ గౌడ్ తెలిపారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు అయ్యన్న శ్రీధర్, దేవేందర్ గౌడ్, సునీత రాజేశ్వర్, గంగాధర్, అనిల్, అర్చకులు నవీన్ కుమార్ తదితరులున్నారు.

## కందుల కొనుగోలు చేపట్టాలి.అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

పకడ్బందీగా కందుల కొనుగోలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాఫెడ్, మార్క్ఫెడ్ సంస్థల ద్వారా, ఏఎంసీ బైంసా, ఏఎంపీ నిర్మల్, ఏఎంసీ ఖానాపూర్, ఏఎంసీ కుబీర్ కొనుగోలు కేంద్రాల్లో కందులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నేటినుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయని నిర్మల్ జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చారు. నేటితో సెలవులు పూర్తి కావడంతో రేపటి నుంచి అన్నిపాఠశాలలు తెరుచుకోనున్నాయని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలకు రావాలని సూచించారు.

## మున్సిపల్ చైర్మన్ కు మున్నూరు కాపుసంఘ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ను రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్ర 11వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘ కమిటీ సభ్యులు ఉన్నారు.

సూర్య

గురువారం, 18 జనవరి 2024

# పారదర్శకంగా మెడికల్ బోర్డు ప్రక్రియ

## - సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్



**మందమర్రి టౌన్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

మెడికల్ అన్ ఫిట్ కోసం మోసగాళ్లను నమ్మవద్దని అత్యంత పారదర్శకంగా మెడికల్ బోర్డు ప్రక్రియ చేపడుతున్నామని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో విధి నిర్వహణ చేయలేని సింగరేణి ఉద్యోగుల కోరకు జనవరి 19 న సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న మెడికల్ బోర్డులో నిపుణులైన వైద్యులు పరీక్షించి అన్ ఫిట్ చేయడం జరుగుతుందనీ, మెడికల్ బోర్డు అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, అక్రమాలకు తావు లేకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా మోసగాళ్లు డబ్బు తీసుకొని అన్ ఫిట్ చేస్తామని ప్రలోభ పెడితే అలాంటి వారిని నమ్మొద్దని, మోసగాళ్ల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ఇలాంటి మోసగాళ్లపై నిఘా పెట్టాల్సిందిగా పోలీసు శాఖను కూడా అప్రమత్తం చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అన్ ఫిట్ అయిన వారి స్థానంలో కారుణ్య నియామకాలను వెంటనే చేపడుతున్నామని, సింగరేణిలో ఇప్పటికే సుమారు 16,000 మంది వారసులకు ఉద్యోగాలు కూడా కల్పించడం జరిగిందనీ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి క్యారమ్ ఎంపిక పోటీలు.

**బెల్లంపల్లి టౌన్, జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20 వ తేదీల్లో హైదరాబాద్ లోని





ఖైరతాబాద్ లో రాష్ట్ర స్థాయి క్యారమ్ ఎంపిక పోటీలు జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. బాలరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. రాజన్న తెలిపారు. అండర్ 12, అండర్ 14, అండర్ 18, అండర్ 21 విభాగాల్లో బాల బాలికలకు ఈ పోటీలు వుంటాయన్నారు. తమ ఎంట్రీలను ఈ నెల 18 వ తేదీలోగా పంపాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ఫిబ్రవరిలో తమిళనాడు లోని మధురైలో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు 9440010404 సెల్ ఫోన్ ను సంప్రదించాలని వారు కోరారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మున్సిపల్ కార్యాలయాన్ని అదనపు జిల్లా కలెక్టర్ హైమద్ ఫైజాన్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఇన్వర్డ్, రెవెన్యూ, బర్త్ అండ్ డెత్, పలు రికార్డులను పరిశీలించి, అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఆయనను శాలువాతో సన్మానించారు.




## ప్రస్తుత సమాజంలో బాలికలకు

# ఆత్మ రక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి



**రామకృష్ణాపూర్, జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన జూల శ్రీనివాస్ కరాటే మాస్టర్ గా గత 20 సంవత్సరాలుగా మంచిర్యాల, రామకృష్ణాపూర్, మందమర్రి, గుడిపేట్ లోని వివిధ పాఠశాలలో విద్యార్థులకు, అదేవిధంగా స్థానిక ఠాగూర్ స్టేడియంలో ఆసక్తి ఉన్న చిన్నారులకు యువతి యువకులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం మంచిది, ముఖ్యముగా కరాటే వలన పట్టుదల ఏకాగ్రత మెమొరీ పవర్ సాహసం పెరుగుతుందని ఆత్మరక్షణకు తోడ్పడుతుందని తల్లిదండ్రులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్, క్రీడలను ప్రోత్సహించాలని ప్రస్తుత సమాజంలో బాలికలకు ఆత్మ రక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి అని ప్రతి ఒక్కరూ ఈ కోణంలో ఆలోచించి నేర్చుకోవాలి అని అన్నారు. ప్రత్యేక శిక్షణకై ఆసక్తి ఉన్నవారు నా యొక్క ఫోన్ నెంబర్ 7981852145 సంప్రదించగలరని పేర్కొన్నారు.

# సర్పంచుల పదవీకాలం పెంచాలి:సర్పంచుల ఫోరం

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో



సర్పంచుల పదవీ కాలాన్ని పెంచాలని సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుంచి ఎస్ఎఫ్సీ నిధులను ప్రభుత్వం గ్రామపంచాయతీలకు జమచేయడం లేదన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచులున్నారు.

# రాములవారి పాదాల ఊరేగింపు

**నిర్మల్ జనవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బైల్ బజార్ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుంచి పలు ప్రధాన వీధుల్లో బుధవారం రాముల వారి పాదాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్య రామాలయ ప్రతిష్ట నేపథ్యంలో రాములవారి పాదాలను పట్టణంలోని పలు వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించామని తెలిపారు.

